విశాలాంధ్ర
శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా

ఈఎస్ఆర్ఎం హైస్కూల్‌ను తనిఖీ చేసిన కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నగరంలోని మూలపేటలో గల ఈ ఎస్ ఆర్ ఎం హైస్కూల్ ను కలెక్టర్ ఎం హరినారాయణన్ తనిఖీ చేశారు. బుధవారం మధ్యాహ్నం హైస్కూల్ కి విచ్చేసిన కలెక్టర్ విద్యార్థుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. చైల్డ్ ఇన్ఫో ప్రకారం విద్యార్థులకు జగనన్న విద్యా కానుక, అమ్మ ఒడి అందించారా, లేదా అని ఆరా తీశారు. సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు సి ఆర్ యాప్ ఆధారంగా సర్వే చేపట్టి, బడి ఈడు పిల్లలు అందరూ బడిలో ఉండేలా చూడాలన్నారు. తొలుత మూల పేటలోని 40/2 వార్డు సచివాలయాన్ని కలెక్టర్ పరిశీలించారు. అనంతరం అరవిందనగర్ లోని నారాయణ జూనియర్ కళాశాలను పరిశీలించారు. స్టూడెంట్ ఇన్ఫో ప్రకారం విద్యార్థుల వివరాలను తప్పనిసరిగా నమోదు చేయాలని కళాశాల సిబ్బందికి సూచించారు.కలెక్టర్ వెంట

నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వికాస్ మర్మత్, డీఈవో గంగాభవాని, ఆర్ ఐ ఓ శ్రీనివాసులు, సమగ్ర శిక్ష ఏపీసి ఉషారాణి, ఎంఈఓ తిరుపాల్, హెచ్ఎం శివరాం ప్రసాద్ తదితరులు ఉన్నారు.

నీట్‌లో 83వ ర్యాంకర్‌కు అభినందన

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నీట్‌లో ఆల్ ఇండియా లెవల్ 83 వ ర్యాంక్, ఓబిసి క్యాటగిరి లో 15వ ర్యాంక్, రాష్ట్ర స్థాయిలో 11వ ర్యాంక్ సాధించిన కీర్తిని యస్‌పి కె.తిరుమలేశ్వరరెడ్డి అభినందించారు. కీర్తి, కావలి 1 టౌన్‌లో విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్-2379, వై .రవి కుమార్తె..చాలా మంచి ర్యాంక్ సాధించారని, ఢిల్లీ ఎయిమ్స్‌లో సీటు పొందడం తల్లిదండ్రులకు, పోలీసు శాఖకు గర్వకారణమని. బాగా చదివి ఉచిత పీజీ సీటు కూడా సాధించాలని .సౌత్ కొరియాలో జరిగిన అండర్-20 ఆసియన్ అథలెటిక్ ఛాంపియన్ షిప్ లో 4×100 రిలే నందు బ్రాంజ్ మెడల్ సాధించిన వి హిమతేజను ఎస్‌పీ అభినందించారు. హిమతేజ చిల్లకూరు స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్- వెంకటేశ్వ ర్లు కుమారుడు. కష్టపడి ఉన్నత శిఖ రాలు అధిరోహించాలని కన్న తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. పోలీసు శాఖ పరంగా అన్ని విధాలా సహాయసహకారాలు అందిస్తామని ఎస్‌పీ తెలిపారు.

గురుకుల పాఠశాలలో భోజన ఏర్పాట్లు

విశాలాంధ్ర -బిట్రగుంట: బోగోలు మండలం కప్పరాళ్ల తిప్ప వద్దగల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ఈ విద్యా సంవత్సరంలోని విద్యార్థులకు అడ్మిషన్లు జరుగుతున్నందున విద్యార్థు లతో పాటు వారి తల్లిదండ్రులు పెద్దఎత్తున తరలివచ్చారు . పరిసరాలలో ఎక్కడ భోజన హోటళ్ళు లేనందున వారికి భోజన వసతి కల్పించాలని పాఠశాల సిబ్బంది కోరడంతో బోగోలులోని బచ్చు అమరా చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు డాక్టర్ ఆనంద్ సాగర్ వారి బృందం భోజన ఏర్పాట్లు చేశారు. దీంతో విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాఠశాల సిబ్బంది చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులకు ధన్యవాదాలు తెలిపారు.

యువగళం పాదయాత్రపై సమావేశం

విశాలాంధ్ర- కందుకూరు రూరల్: త్వరలో కందుకూరు నియోజక వర్గంలో జరగనున్న టిడిపి జాతీయ ప్రధాన కార్య దర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్రపై చర్చించేందుకు కందుకూరు నియోజకవర్గ పార్టీ కార్యా లయంలో కందుకూరు మండల ముఖ్య నాయకులతో నియోజకవర్గ ఇన్‌చార్జి ఇంటూరి నాగేశ్వరరావు, పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మాజీ శాసనసభ్యులు డాక్టర్ దివి శివరాం సమావేశం నిర్వహించారు. రాళ్లపాడు ప్రాజెక్టు వద్ద నారా లోకేష్‌కు ఘన స్వాగతం పలికేందుకు అందరూ తరలిరావాలని నేతలు కోరారు. పాదయాత్రలో భాగంగా, వలేటివారిపాలెంలో బహి రంగ సభ జరుగుతుందని, అన్ని గ్రామాల నుంచి పార్టీ నాయ కులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలివచ్చి కార్యక్రమాన్ని జయప్రదం చేసేలా చూడాలని నేతలు సూచించారు.మండల పార్టీ అధ్యక్షుడు నార్నే రోశయ్య ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి, మండలం లోని అన్ని గ్రామాల నుంచి పార్టీ నేతలు హాజరయ్యారు.

కావలి నియోజకవర్గంలో యువగళం విజయవంతం

- టిడిపి నియోజకవర్గ ఇంచార్జి సుబ్బానాయుడు

విశాలాంధ్ర - కావలి: నియోజకవర్గంలో యువగళం విజయవంతమైందని, అనుకున్న దానికంటే ఎక్కువగా ప్రజల నుండి ఆద రణ లభించిందని టిడిపి నియోజకవర్గ ఇంచార్జి మాలేపాటి సుబ్బానాయుడు తెలిపారు. బుధవా రం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో సుబ్బా నాయుడు ఆధ్వర్యంలో పత్రికా విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో సుబ్బానాయుడు మాట్లాడుతూ టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మా యువ నాయకులు నారా లోకేష్ యువగళం పాదయాత్ర మన కావలి నియోజవర్గంలో జయప్రదం చేసిన నియోజకవర్గ ప్రజలకు, టీడీపీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు పేరు పేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపుతున్నామన్నారు. అదేవిధంగా లోకేష్ పాదయాత్రకు జనం లేరంటూ వైసీపీ అసత్య ప్రచారం చేయడం వారి దిగజారుడు తనానికి నిదర్శనమని పేర్కొన్నారు. సోషల్ మీడియాలో రాసినోళ్లకు, మాట్లాడినోళ్లకు కళ్ళున్నాయా? అంటూ ప్రశ్నించారు. లోకేష్ కి వస్తున్న ప్రజాదారణ చూసి ఓర్వ లేకనే పిచ్చిపిచ్చిగా మాటలు మాట్లాడుతున్నారని, ఇటువంటి వ్యాఖ్యలు చేస్తే తోలు తీస్తానని హెచ్చరించారు. వైసీపీ నాయకులు ఇటువంటి ప్రచారాలు చేయడం మాని, కావలి నియోజకవర్గంలో జరిగే కార్యక్రమాలపై దృష్టి సారించాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి మొగిలి కల్లయ్య, పట్టణ ఉపాధ్యక్షుడు గుత్తికొండ కిషోర్ బాబు, పట్టణ కార్యదర్శి జ్యోతి బాబురావు పాల్గొన్నారు.

కార్ల దొంగ అరెస్టు

విశాలాంధ్ర - కావలి: పెళ్లిళ్ల కోసమై కార్లు బాడుగకు తీసుకొని వెళ్లి వాటిని తిరిగి ఇవ్వకుండా గుర్తు తెలియని వ్యక్తులు వద్ద కుదవ పెడుతున్న అమీర్ ను కావలి రెండవ పట్టణ పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా కావలి రెండవ పట్టణ పోలీసు స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో డీఎస్పీ వెంకటరమణ మాట్లాడుతూ కావలి పట్టణానికి చెందిన రాహుల్ కు ఒక కారు ఉండగా పెళ్లిళ్ల పేరుతో తీసుకొని వెళ్లి తాకట్టు పెడుతున్నాడని తెలిపారు. తాకట్టు ద్వారా వచ్చిన డబ్బులతో జల్సాలు చేస్తున్నారని తెలిపారు. షాహుల్ ఫిర్యాదు మేరకు విచారణ జరిపి అమీర్ ను అరెస్టు చేసి రిమాండ్ కు పంపినట్లు తెలియజేశారు. సయ్యద్ సిద్ధిక్ అహ్మద్ కోసం గాలింపులు చేపట్టినట్లు తెలిపారు. వారి నుండి మూడు కార్లు స్వాధీనం చేసుకున్నారని డిఎస్పి తెలిపారు. ఈ కార్యక్రమంలో రెండవ పట్టణ సిఐ సుధాకర్, సిబ్బంది పాల్గొన్నారు.

అర్హులైన పాత్రికేయులు అందరికీ అక్రిడిటేషన్లు మంజూరు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: జిల్లాలో ప్రభుత్వ నిబంధనల మేరకు అర్హులైన పాత్రికేయులు అందరికీ అక్రిడిటేషన్లు మంజూరు చేస్తూ కలెక్టర్ ఎం.హరి నారాయణన్ అధ్యక్షతన బుధవారం జరిగిన జిల్లా మీడియా అక్రిడేషన్ కమిటీ సమావేశం నిర్ణయం తీసుకుంది. బుధవారం సాయంత్రం కలెక్టరేట్ లోని కలెక్టర్ వారి చాంబర్లో జిల్లా సమాచార, పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి మీడియా అక్రిడి టేషన్ కమిటీ రెండో సమావేశం కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. నిబంధనల ప్రకారం డాక్యు మెంట్లు సమర్పించిన అన్ని చిన్న,పెద్దపత్రికలు, పిరియాడికల్స్, కేబుల్ ఛానళ్ళకు అర్హత మేరకు అక్రిడిటేషన్లు కమిటీ మంజూరు చేసింది. రెండో సమావేశంలో సుమారు 130 అక్రిడిటేషన్లు మంజూరుకు కమిటీ ఆమోదించింది. తొలుత జిల్లాలో అక్రిడిటేషన్ల మంజూ రుకు చేపట్టిన చర్యలను, వివిధ పత్రికలకు మంజూరు చేయ వలసిన జాబితాను, వివరాలను కలెక్టరుకు, కమిటీ సభ్యులకు జిల్లా సమాచార, పౌర

సంబంధాల అధికారి వివరించారు. అక్రిడిటేషన్‌లు పొందిన జర్నలిస్టులు, హెల్త్ కార్డ్స్ కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో అక్రిడిటే షన్ కమిటీ సభ్యులు సాక్షి మస్తాన్ రెడ్డి, ఆంధ్రప్రభ వెంకటేశ్వర్లు, పున్నమి కోటేశ్వర రావు, కెమెరా మన్ మాల్యాద్రి, వైఎస్ఆర్ ఆరోగ్య శ్రీ కోఆర్డినేటర్ చంద్రశేఖర్, జిల్లా కార్మిక శాఖాధికారి, వెంకటేశ్వం రావు, ఆర్‌టిసి ఆర్ఎం శేషయ్య, హౌసింగ్ పీడీ నాగరాజు, ఎఐఐఐ కిషోర్, పిఆర్వోలు రమేష్, రవీంద్ర, వినోద్ పాల్గొన్నారు.

బడుగు బలహీన వర్గాల పై పాలకుల చిన్నచూపు

- సామాజిక హక్కుల వేదిక

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ ప్రజల సమస్యల మీద, వారి హక్కు ల సాధనకై , సామాజిక హక్కుల వేదిక ఆధ్వర్యంలో బుధవారం నెల్లూరులోని మన హాస్పిటల్ ఆవరణలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. సామాజిక హక్కుల వేదిక జిల్లా కన్వీనర్ వి.రామరాజు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశం లో దళితసంఘాల నాయకులు దక్కారమణయ్య, సి.హెచ్.దళితబాబు , ప్రజాసంఘాల నాయకులు వాటంబేటి నాగేంద్ర, పి.లీలామోహన్ , షేక్.ముక్తియార్, షేక్.షానవాజ్ , శివాజీబోధి , సుబ్బరాయులు పముజుల హరి , వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు భక్తులు మాట్లాడుతూ జనాభా ప్రాతిపదికన అన్ని స్థాయిల్లో ప్రజా ప్రాతినిధ్యం రిజర్వేషన్లు కల్పించాలని మహిళా రిజర్వేషన్ బిల్లు 33 శాతం బీసీ కులాలకు న్యాయం జరిగేలా

పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టాలని ప్రైవేట్ రంగ పరిశ్రమలలో కూడా ఎస్సీ ఎస్టీ మైనారిటీ బీసీ వర్గాల వారికి జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించా లని ఆంధ్రప్రదేశ్ సమగ్ర అభివృద్ధి ప్రత్యేక హోదా ఉత్తరాంధ్ర రాయలసీమ లకు ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వాలని, ఎస్సీ, ఎస్టీ, సబ్ ప్లాన్ నిధులు వారికి కేటాయించాలని, పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గిస్తూ ఎస్సీ ఎస్టీ మైనారిటీ బీసీలకు ధరించే రేఖకు దిగువ ఉన్న వారికి ఉచితంగా కరెంటు ఇవ్వాలని ఈ సమావేశం తీర్మానం చేసింది. దీనిపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించకపోతే సామాజిక హక్కుల వేదిక ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటం చేపడుతామని సామాజిక హక్కుల వేదిక జిల్లా కన్వీనర్ వివేకం రామరాజు తెలిపారు.

పాఠ్యపుస్తకాలు పంపిణీలో ప్రభుత్వం విఫలం

విశాలాంధ్ర - కావలి: విద్యా సంవత్సరం ప్రారంభమై సుమారు రెండు నెలలు గడుస్తున్నప్పటికీ ప్రభుత్వ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందించడంలో ప్రభుత్వం విఫలమైందని ఎస్ఎఫ్ఐ నాయకులు విమర్శించారు. కావలి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక కసాయి వీధిలోని ఎస్ఎఫ్ఐ కార్యాలయం నుండి ఉదయగిరి బ్రిడ్జి సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం అక్కడ రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు యం.శ్రీహర్ష, పి.శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను మార్కెట్లోకి వెళ్లి పాఠ్య పుస్తకాలను కొనుక్కోవాలని చెప్పడాన్ని ఎస్ఎఫ్ఐ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. అంతేకాకుండా రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులను, నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేయాలన్నారు. కాలేజీలోనే విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం కూడా అమలు చేయాలని, ప్రభుత్వ హాస్టల్లో మెస్, కాస్మోటిక్ చార్జీలు, పెంచి నాడు - నేడు పనులను ప్రారంభించాలన్నారు. హాస్టల్

ప్రారంభమై ఇప్పటికి 30 రోజులు గడుస్తుందని, హాస్టల్ విద్యార్థులకు రావలసిన బెడ్షీట్లు, ట్రంకు పెట్టెలు, కనీస వసతులు ఇంతవరకు అందకపోవడం వల్ల విద్యార్థులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే హాస్టల్లో మెరుగైన వసతులు సౌకర్యాలను కల్పించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నెల్లూరు జిల్లా సహాయ కార్యదర్శి సూర్య, కావలి అధ్యక్షులు అజయ్, ఉపాధ్యక్షులు ఉదయ్, రాకేష్, సాయి, విద్యార్థులు పాల్గొన్నారు.

యువగళం పాదయాత్రకి 13,14వ తేదీల్లో విరామం

- వైసీపీ ఫేక్ ప్రాపగాండపై లోకేష్ న్యాయపోరాటం

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: గుర్రంపాటి దేవేందర్ రెడ్డి, పోతుల సునీతలపై క్రిమినల్ కేసులు దాఖలుకు సంబంధించి మంగళగిరి అడిషినల్ మేజిస్ట్రేట్ ముందు వాంగ్మూలం ఇచ్చేందుకు లోకేష్ హాజరవుతున్న కారణంగా ఈ నెల 13,14 తేదీలలో యువగళం పాదయాత్ర కి విరామం ఏర్పడింది. తన కుటుంబంపైనా అసత్య ఆరోపణలని ప్రచారం చేస్తున్న వైసీపీ నేతల ఫేక్ ప్రాపగాండపై టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ న్యాయపోరాటం మొదలు పెట్టారు. గతంలో తప్పుడు వార్తలు రాస్తూ, తనని అప్రతిష్ట పాలు చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్న సాక్షిపై పరువునష్టం దావా వేశారు. అనంతరం వైసీపీ నేతలు, సోషల్ మీడియా బాధ్యులు కూడా తనని టార్గెట్ చేస్తూ చేసిన అసత్య ప్రచారంపై క్రిమినల్ కేసులు దాఖలు చేశారు. వైసీపీ సోషల్ మీడియా కో-ఆర్డినేటర్, ఏపీ ఫారెస్ట్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్, ఏపీ ప్రభుత్వ చీఫ్ డిజిటల్ డైరెక్టర్ గుర్రంపాటి దేవేందర్ రెడ్డి, వైసీపీ ఎమ్మెల్సీ పోతుల సునీతలపై టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ మంగళగిరి మెజిస్ట్రేట్ కోర్టులో క్రిమినల్ కేసులు దాఖలు చేశారు. లోకేష్ పిన్ని కంఠమనేని ఉమామహేశ్వరి అనారోగ్య సమస్యలతో బలవన్మరణానికి పాల్పడ్డారు. ఈ ఆత్మ హత్య పై వైసీపీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గుర్రంపాటి దేవేందర్ రెడ్డి లోకేష్‌పై సామాజిక మాధ్యమాల్లో దుష్ప్రచారం చేశారు. ఉమామహేశ్వరి మరణానికి జూబ్లీ రోడ్డు నెం.45 సర్వే నెం. 273, 274, 275, 276 లలోని 5.73 ఎకరాల భూమి వివాదమే కారణం అని తన సోషల్ మీడియా ద్వారా విషప్రచారం చేశారు. ఆ వివాదం, ఆ సర్వే నంబర్లూ ఫేక్ అని తేలింది. అయినా గుర్రంపాటి దేవేందర్ రెడ్డి మరో కట్టుకథ అల్లి ప్రచారంలో పెట్టారు. హెరిటేజ్ లో రూ.500 కోట్ల పెట్టుబడులు పెట్టిన ఉమామహేశ్వరిని మోసం చేయడంతో ఆమె ఆత్మహత్య చేసుకుందని తప్పుడు రాతలు రాశారు. తప్పుడు రాతలపై గుర్రంపాటి దేవేందర్ రెడ్డికి తన లాయర్ దొద్దాల కోటేశ్వరరావు ద్వారా నోటీసులు పంపారు. గుర్రంపాటి దేవేందర్ రెడ్డి వైసీపీ సోషల్ మీడియా కో-ఆర్డినేటర్, ఏపీ ఫారెస్ట్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్, ఏపీ ప్రభుత్వ చీఫ్ డిజిటల్ డైరెక్టర్ గా పనిచేస్తుండడంతో ఆయా కార్యా లయాలకు నోటీసులు పంపితే తీసుకోలేదు. చివరికి గుర్రంపాటికి వాట్సప్ ద్వారా నోటీసులు పంపారు. సెప్టెంబరు 2022లో తాడేపల్లి వైసీపీ కేంద్ర కార్యాల యంలో వైసీపీ ఎమ్మెల్సీ పోతుల సునీత మాట్లాడుతూ నారా చంద్ర బాబుని సారా చంద్ర బాబు నాయుడు అని పిలవాలని కోరారు. హెరిటేజ్ సంస్థ ద్వారా వ్యాపారం చేస్తున్నామని చెబుతూ సారా పరిశ్రమ నడుపుతున్నారని ఆమె ఆరోపించారు. బీ-3 అంటే భువనేశ్వరి, బ్రాహ్మణి, బాబు అని, వీరు రాష్ట్రంలో సారా ఏరులై పారించి కోట్లు గడించారని తప్పుడు ఆరోపణలు చేశారు. భువనేశ్వరి, బ్రాహ్మణి కొట్టుకున్నారని, లోకేష్‌కి మగువ, మందు లేనిదే నిద్ర పట్టదంటూ..

చంద్రబాబు, లోకేష్ లకు మందు తాగనిదే మాట పెగలదని సునీత వ్యాఖ్యా నించారు. వ్యక్తిగత, రాజకీయ ప్రయోజనాల కోసం తనపైనా, తన కుటుంబంపైనా పోతుల సునీత చేసిన దారుణమైన తప్పుడు వ్యాఖ్యలపై నారా లోకేష్ మంగళగిరి కోర్టులో క్రిమినల్ కేసు దాఖలు చేశారు. గుర్రంపాటి దేవేందర్ రెడ్డి, పోతుల సునీతలపై దాఖలు చేసిన కేసుల్లో ఐపిసి సెక్షన్ 499, 500 ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని కోర్టును కోరారు. ఈ కేసులో పిటిషనర్ అయిన నారా లోకేష్ వాంగ్మూలాన్ని మంగళగిరి అడిషినల్ మేజిస్ట్రేట్ కోర్టులో 14వ తేదీ శుక్రవారం నమోదు చేయనున్నారు. యువగళం పాదయాత్రలో ఉన్న నారా లోకేష్ 12న పాదయాత్ర ముగించుకొని బయలుదేరి అమరావతి రానున్నారు. కోర్టు పనిమీద వస్తుండడంతో యువగళం పాదయాత్రకి 13,14వ తేదీలలో విరామం ప్రకటించారు.

స్కాన్ సెంటర్ లను తనిఖీ చేసిన వైద్యాధికారులు

విశాలాంధ్ర - కావలి: పట్టణంలోని పలు స్కాన్ సెంటర్ లను, హాస్పిటల్స్ ను పిసిపి ఎన్ డిటి అధికా రులు బుధవారం తనిఖీ చేశారు. ప్రశాంతి 4డి స్కాన్ సెంటర్, అక్బర్ షా 4డి స్కాన్ సెంటర్, దీప్తి 4డి స్కాన్ సెంటర్, లైఫ్ కేర్ హాస్పిటల్స్ ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించుట చట్టరీత్యా నేరమని, నిర్వహించిన చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. విధిగా ప్రతి నెల ఫారం-ఎఫ్ లను జిల్లా అప్రాప్రియేట్ అథారిటీ, డిఎం హెచ్వో కు తప్పనిసరిగా సమర్పించాలని తెలిపారు. ధరల పట్టికను, పిసిపిఎన్ డిటి చట్ట అవగాహన బోర్డులను రిసెప్షన్ వద్ద ఏర్పాటు చేయాలనీ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఈఎంవో బి.శ్రీనివాసరావు, డిప్యూటి డిఈఎంవో కే.కనకరత్నం పాల్గొన్నారు.

గ్రంధి సతీమణి ని పరామర్శించిన మాలేపాటి

విశాలాంధ్ర - కావలి : పట్టణ టిడిపి అధ్యక్షుడు గ్రంధి యానాదిశెట్టి సతీమణి అనారోగ్యంతో పట్టణంలోని కందుకూరి హాస్పిటల్ నందు చికిత్స తీసుకుంటున్న నేపథ్యంలో కావలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు బుధవారం హాస్పిటల్ కు వెళ్లి ఆమె ను పరామర్శించారు. హాస్పిటల్ వైద్యులతో సుబ్బానాయుడు మాట్లాడి మెరుగైన వైద్య చికిత్సలు అందించాలని కోరారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులు, పట్టణ అధ్యక్షుడు గ్రంధి యానాది శెట్టి, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ పోతుగంటి అలేఖ్య, పార్టీ ముఖ్య నాయకులు పోతుగంటి శ్రీకాంత్ లతో కాసేపు మాట్లాడారు.

పవన్ కళ్యాణ్ పై చర్యలు తీసుకోవాలి

వాలంటీర్ల డిమాండు

విశాలాంధ్ర-ముత్తుకూరు: జన సేన అధినేత పవన్ కళ్యాణ్ మహిళా వాలంటీర్లు అదృశ్యమై పో తున్నారని చెప్పడం విచార కరమని అలాంటి వ్యక్తిపై ప్రభు త్వం కఠిన చర్యలు తీసుకో వాల్సిన అవసరం ఎంతైనా ఉందని వాలంటీర్లు డిమాండు చేశారు. పవన్ కళ్యాణ్ మహిళా వాలంటీర్లు ఎక్కడ ఎంతమంది అదృశ్యమయ్యారో స్పష్టంగా తెలపాలని, అలా కాకుండా ప్రభుత్వంపై బురదజల్లే విధంగా మాట్లాడడం ఏంట ని ప్రశ్నించారు. ఉదయం మండలంలోని వాలంటీర్లు అందరూ మండల పరిషత్ కార్యా లయం వద్ద నుండి బస్టాండ్ వద్దకు చేరుకొని బస్టాండ్ కూడలిలో పవన్ కళ్యాణ్ కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అక్కడి నుండి ప్రదర్శనగా స్థానిక పోలీస్ స్టేషన్‌కు వెళ్లి పవన్ కళ్యాణ్ పై తక్షణం చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎస్సై శివకృష్ణారెడ్డికి వినతి పత్రం అందించారు. బస్టాండ్ సెంటర్‌లో పవన్ కళ్యాణ్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.

చిన్నారులు, వృద్ధాశ్రమంలో అన్నదానం

విశాలాంధ్ర బ్యూరో -నెల్లూరు: జనహిత వాత్స ల్య చిన్నారుల వృద్ధుల ఆశ్రమంలో తక్కోలు వెంకటేశ్వర్లు, స్పెషల్ బ్రాం చ్ సబ్ ఇన్‌స్పెక్టర్లు, సతీమణి తక్కోలు విజయలక్ష్మి రెండవ వర్ధంతి బుధవారం సందర్భంగా అన్నదానం నిర్వహించడంతో పాటు పిల్లలకు స్నాక్స్ అందించారు. గత సంవత్సరం వర్ధంతి సందర్భంగా అనాథ పిల్లలకు అన్న దాన కార్యక్రమాలు నిర్వహిం చడం వారి మంచి వ్యక్తిత్వానికి నిదర్శనమని, కరోనా టైం లోనూ అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారని విధి నిర్వహణలో నిజాయతీగా సేవ లం దిస్తూ నలుగురికి సహాయపడుతున్న స్పెషల్ బ్రాంచ్ సబ్ ఇన్‌స్పెక్టరు వెంకటేశ్వర్లు సేవలు అభినందనీయమని ఎపిజిఇఫ్ జిల్లా చైర్మన్ చేజర్ల సుధాకర్ రావు కొనియాడారు. అనాథ బిడ్డల ఆకలి తీర్చేందుకు ముందుకు వచ్చిన ఎస్ఐ వెంకటేశ్వర్లు సేవలు అభి నందనీ యమని సంస్థ ఆర్గనైజింగ్ సెక్రెటరీ సాంబశివరావు అన్నారు. ఈ కార్యక్ర మంలో వారి కుమార్తెలు సాయి భావన, సాయి హరిప్రియ, సేవా టీం నిర్వాహకులు ఎ పరిమళ, విశ్వనాథం, సభ్యులు సురేష్ , అక్షయ, ఆశ్రమం సిబ్బంది మల్లికార్జున, గిరి పాల్గొన్నారు.

యువగళానికి టిడిపి నాయకుల సంఘీభావం

విశాలాంధ్ర- వరికుంట పాడు: నారా లోకేష్ ప్రతి ష్టాత్మ కంగా నిర్వహిస్తున్న యువగళం పాదయాత్రకు సంఘీభావంగా నార్త్ కృష్ణం రాజుపల్లె నుంచి భారీగా వాహనాలు బయలు దేరాయి. స్థానిక సర్పంచ్ పందిటి వెంకట నారాయణ రాజు ఆధ్వర్యం లో పలువురు కార్యకర్తలతో పాదయాత్రలో పాల్గొన్నారు. ఈ కార్య క్రమంలో మాజీ సర్పంచ్ కీర్తి పాటి వెంకట్ రాజు, ఉలిసే నారాయణరాజు, బులెట్ వెంకటరాజు, పందిటి వెంకటరామయ్య పాల్గొన్నారు.

15న కందుకూరులో యువగళం ప్రారంభం

- సభకు రాళ్లపాడు ప్రాజెక్టు పరిశీలన

విశాలాంధ్ర- కందు కూరు రూరల్: ఈ నెల 15 వ తేదీ యువనేత, యువ నాయకుడు నారా లోకేష్ పాదయాత్ర సందర్భంగా కందు కూ రు ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వర రావు ఆదేశాల మేర కు స్వాగత ఏర్పాట్ల ను పర్య వేక్షిం చారు. వలేటి వారి పాలెంలో బహి రంగ సభ జరిగే ప్రదేశాన్ని రాళ్ల పా డు ప్రాజెక్టు మీదుగా కొత్తపేట గ్రా మం వరకు జరుగుతున్న స్వాగత ఏర్పా ట్లను కందు కూ రు పట్టణ టిడిపి అధ్యక్షులు దామా మల్లేశ్వర రావు, ము స్లిం మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి షేక్ రఫీ, పట్టణ పార్టీ ఉపాధ్యక్షులు వడ్డెర రవిచంద్ర, 32 వ వార్డు అధ్యక్షులు ముప్పవరపు వేణు పాల్గొన్నారు.

నేడు మండల పరిషత్ ఉపాధ్యక్షుల-1 పదవికి ఎన్నిక

విశాలాంధ్ర-రాపూరు : రాపూరు మండల పరిషత్ ఉపాధ్యక్షుల-1 పదవికి గురువారం ఉదయం 11 గంటలకు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపి ఉపాధ్యక్షు లు-1 పదవికి పరోక్ష ఎన్నికకు ప్రత్యేక సమావేశం నిర్వహి స్తామని మండల అభివృద్ధి అధికారి అప్పాజీ తెలిపారు.

మహారాజశ్రీ గూడూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ వారి కోర్టులో
OS.No : 522/2022
Andhra Pragathi Grameena Bnak
Podalakuru Branch
(Rep by its Branch Manager) ....వాది
Vs
1. Gonugunta Ram Mohan & another
ప్రతివాదులు
To
Gonugunta Rama Mohan (D1)
R/o Vavileru Village
Chejarla Mandal, SPSR Nellore Dist.
పై నెంబరు దావాలో పరిహారం లోను రికవరీ నిమిత్తం వాది మీమీద దావా దాఖలు చేసి వున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తము తే.20-07-2023కి వాయిదా వేసి వున్నారు. కావున వాయిదా రోజు ఉదయము 10.30 గంటలకు మీరు స్వతహాగా గాని, సంపూర్ణముగా సంజాయిషి పొందిన అన్ని ప్రశ్నలకు ఉత్తరములు చెప్పగూడిన ప్లీడరు ద్వారా గాని పై కోర్టులో హాజరై అక్షేపణలు ఉన్న యడల తెలుపుకోవచ్చును. లేనియడల పై విషయము మీ పరోక్షములో తీర్మానించబడును.
ఇట్లు
చిల్లకూరు రఘునాథరెడ్డి
వాది తరపు న్యాయవాది

పెంచలకోనలో వేలం పాటలు.. సీల్డ్ టెండర్లు..

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు మండలం లోని పెంచల కోన క్షేత్రంలో బుధవారం ఉద యం పది గంటలకు జరిగిన బహిరంగ వేలం పాటలు, సీల్డ్ టెండరు నిర్వ హించారు. షీల్డ్ టెండర్లలో షాలోమ్ సెక్యూరిటీ సర్వీస్ వారు శాని టేషన్, అన్నదానం, ప్రసాదం పోటులో వగైరాలకు పనివారిని అవసరమైనప్పుడు సప్లై చేసేం దుకు టెండర్ కోడ్ చేశారు. కాటేజీకి సంబంధించిన దుప్పట్లు, దిండ్లు, దిండు కవర్లు పరుపులు సరఫరా చేసేందుకు శ్రీలక్ష్మి శ్రీనివాస టెక్స్టైల్స్ వారు టెండర్ కోడ్ చేయగా మిగిలిన తల నీలాలు పోగు చేసుకున్న హక్కు భద్రపరిచిన తలనీనాలు (సుమారు 500 కేజీలు పైన), అన్నదానంలో భక్తులు సమర్పించిన మిక్స్ బియ్యం (సుమారు 8 టన్నులు), దేవస్థానం (టూరిజం పార్కు లో) బిల్డింగ్ నెలవారి లైసెన్స్ కు ఇచ్చుట (కళ్యాణాల కోసం), షెడ్యూల్లో తెలిపిన ఎయిర్ కండిషనర్ సప్లై చేయడం, వేలం పాటలు మాత్రం టెండ ర్ దారులు పాల్గొన లేనందున వాయిదా వేశారు. తిరిగి బహిరంగ వేలం, షీల్డ్ టెండర్లు తిరిగి 21వ తేదీ శుక్రవారం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ సహాయ కమిషనర్ , కార్యనిర్వహ ణాధికారి కె.జనార్ధన్ రెడ్డి, దేవాదా య శాఖ ఇన్‌స్పెక్టర్ సుదీర్ బాబు, ధర్మకర్తల సభ్యులు, ఆలయ ప్రధాన అర్చకులు, పోలీసు అవుట్ పోస్టు సిబ్బంది, పెంచ లకోన ఆఫీసు సిబ్బంది పాల్గొన్నారు.

లోకేష్ కు దమ్ముంటే కావలి లో పోటీ చేయాలి: ఎమ్మెల్యే

విశాలాంధ్ర - కావలి: టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కు దమ్ముంటే కావలి నియోజకవర్గంలో తన పై పోటీ చేసి గెలవాలని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి సవాల్ విసిరారు. స్థానిక ఎమ్మెల్యే నివాసంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ యువగళం పాదయాత్ర కావలి నియోజకవర్గంలో అట్టర్ ఫ్లాప్ అయిందన్నారు. కావలి నియోజక వర్గం నుంచి ఎమ్మెల్యేగా నువ్వు పోటీ చేస్తే నా ప్రతాపం ఏమిటో చూపుతానని, 50 వేల మెజార్టీతో గెలుస్తానని, గెలవలేకపోతే రాజకీయాలకు పూర్తిగా స్వస్తి చెప్తానని సవాల్ విసిరారు.

పవన్ వ్యాఖ్యలను వక్రీకరించి వాలంటీర్లను రెచ్చగొడుతున్నారు..

- కొందరు వాలంటీర్లు చేసిన తప్పులపైనే పవన్ వ్యాఖ్యలు
- సమావేశంలో జనసేన నాయకుల వెల్లడి

విశాలాంధ్ర - కావలి: జనసేన అధినేత పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలను వక్రీకరించి, వాలంటీర్లను రెచ్చగొడుతున్నారని, వాలంటీర్లు అపార్థం చేసుకునేలా చేస్తున్నారని కావలి జనసేన నాయకులు పేర్కొన్నారు. బుధవారం "జర్నలిస్టు క్లబ్" లో జనసేన పార్టీ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన మీడియా సమవేశంలో నాయకులు మాట్లాడుతూ వాలంటీర్లు వ్యవహార శైలిపై తమ పార్టీ అధినేత చేసిన వ్యాఖ్యలను తప్పుగా అర్థం చేసుకొని దిష్టి బొమ్మలు దగ్ధం చేస్తున్నారని, కొన్ని చోట్ల తోటి వాలంటీర్లపై జరిగిన దాడులు ఇతర అంశాలపై వారు వారు ఎందుకు స్పందించ లేదన్నారు. కొందరు వాలంటీర్లు చేసిన తప్పులపైనే తమ నాయకుడు స్పందించారని అందరినీ అనలేదన్నారు. తక్కువ జీతానికి వారు విధులు నిర్వహిస్తున్నారని, తాము అధికారంలోకి వస్తే ఉన్నత స్థాయి విద్యావంతులకు రూ.10 లక్షల వంతున అభివృద్ధి కొరకు ఆర్థిక సహాయం అందజేస్తామని పవన్ కళ్యాణ్ చెప్పార న్నారు. వాలంటీర్లు జనసేన మ్యానిఫెస్టో చదవాలని, నిరుద్యోగ యువతకు ఉద్యో గ, ఉపాధి కల్పించడమే తమ అభిమతమన్నారు. వాలంటీర్లు కూడా తమ భవి ష్యత్తు, వారి పిల్లల భవిష్య త్తు కోసం తమ పార్టీకి ఓట్లు వేయాలని కోరారు. కావలి ఎమ్మెల్యే కూడా నియోజక వర్గ అభివృద్ధిపై దృష్టి సారిం చాలన్నారు. ఈ సమావేశం లో జనసేన జిల్లా కార్యదర్శి సమ్మను వెంకట సుబ్బయ్య, పోబ్బా సాయి విఠల్, తిరుమలశెట్టి సుధీర్, మన్నేపల్లి రుషికేష్,జి. వెంకయ్య, జి.రవికుమార్, జి. నాగార్జున, సాధనాల మణికంఠ, చంటి, మస్తాన్, శరణ్, లక్ష్మణ్, ప్రవీణ్, రామకృష్ణ, మంద శ్రీను, ప్రసాద్ రావు, తోట వంశీ, కమలేష్, వేణు గోపాల్ పాల్గొన్నారు.

షేక్ ముక్తార్‌కు జన్మదిన శుభాకాంక్షల వెల్లువ

విశాలాంధ్ర-రాపూరు: టిడిపి తిరుపతి పార్లమెంట్ జిల్లా మైనార్టీ ఉపాధ్యక్షులు, రాపూరు పట్టణ టిడిపి అధ్యక్షులు షేక్ ముక్తార్ పుట్టిన రోజు వేడుకల్లో భాగంగా టిడిపి రాపూరు మండల నాయకులు, కార్య కర్తలు, శ్రేయోభిలాషులు షేక్ ముక్తార్ కు ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా షేక్ ముక్తార్ మాట్లాడుతూ తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మండల టిడిపి నాయకులకు, అభిమా నులకు, కార్యకర్తలకు షేక్ ముక్తార్ కృతజ్ఞతలు తెలిపారు.

జాతీయ శ్రేష్ఠ ప్రవేశ పరీక్షలలో రాపూరు విద్యార్థిని షైనీకి 70వ ర్యాంక్

విశాలాంధ్ర-రాపూరు: కేం ద్ర సామాజిక న్యాయం, సాధి .కారత మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో జాతీయ స్థాయి లో 8,9,10, ఇంటర్మీ డి యట్ ప్రవేశాల కోసం నిర్వ హించే శ్రేష్ఠ 2023 ప్రవేశ పరీక్షలో నెల్లూరు జిల్లా, రాపూరు పట్టణంలోని అరుంధతి వాడకు చెందిన పచ్చిగల్ల షైనీ జాతీయ స్థాయిలో 70 ర్యాంకు సాధించి ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ఎలాంటి కోచింగ్ లేకుండానే రాపూరు ప్రభుత్వ హైస్కూల్లో విద్యన భ్యసిస్తూ 10వ తరగతిలో 494 మార్కులతో ఉత్తీర్ణురాలై తొలి ప్రయత్నం లో నే ర్యాంకు సాధించింది. ఇటీవలే జాతీయ స్థాయిలో రగ్బీ ఆటలో పూణేలో పాల్గొన వచ్చని ఈ నెల 8వ తేదీ నూజివీడు ట్రిపుల్ ఐటీలో స్పోర్ట్స్ కోటాలో సీటు కైవసం చేసు కుంది. ఈ సందర్భంగా పలువురు షైనీని అభినం దించారు. జాతీయ స్థాయిలో 70 వ ర్యాం కును, ప్రభుత్వ పాఠశాలలో చదువుతూ కైవసం చేసుకున్న షైనీని పలువురు అభినందించారు.

బదిలీపై ఉపాధ్యాయులకు ఆత్మీయ వీడ్కోలు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: జడ్పీహెచ్ఎస్ గుమ్మల దెబ్బ పాఠశాలలో పని చేసి బదిలీపై వెళ్లిన ఉపాధ్యా యిని ఉపాధ్యాయులకు ఆత్మీయ వీడ్కోలు కార్య క్రమాన్ని బుధవా రం పాఠశాలలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్ర మానికి పాఠశాల పధోనోపాధ్యాయురాలు ఇందిరాదేవి అధ్యక్షత వహించగా ఉపాధ్యా యిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ కార్యక్ర మంలో ఏపీ ప్రైమరీ టీచర్స్ అసోసియేషన్ నెల్లూరు జిల్లా అధ్యక్షులు బచ్చు డేవిడ్ చిన్నబాబు మాట్లాడుతూ మంచి ఉపాధ్యాయు లు బది లీ పై వెళ్లడం బాధా కరం అన్నారు. పని ప్రభుత్వ ఉద్యో గులకు బదిలీలు తప్పనిసరి అని ఒకే చోట పని చేయలేరని వివిధ ప్రాంతాలలో పనిచేస్తూ అన్ని ప్రాంతాలు లోని తమ బోధనలతో రేపటి పౌరులుగా విద్యార్థులను తీర్చిదిద్దడం ఉపాధ్యా యుల కర్తవ్యం అని, అటువంటి కర్తవ్యాన్ని నిర్వహించడంలో ఎనలేని కృషి చేస్తున్నారని డేవిడ్ చిన్న బాబు అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులైన వేణు, ప్రసన్న, శివకుమార్, మహమ్మద్ రఫీ మధుసూదన్, సాయి, శివకుమార్, సునీల్, రేణుకాదేవి, శ్యామల, గంగాధర్, మల్లికార్జున రావు, రవికుమార్‌తో పాటు విద్యార్థిని విద్యార్థు లు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ఉపాధ్యా యులకు అభి నందనలు తెలుపుతూ ఘనంగా వీడ్కోలు పలికారు.

పవన్ కళ్యాణ్ పై బురద చల్లితే ఊరుకునేది లేదు:జనసేన



విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: వాలంటీర్లను అడ్డం పెట్టుకొని తమ నాయకుడు పవన్ కళ్యాణ్‌పై బురద చల్లితే చూస్తూ ఊరుకునేది లేదని, రాజకీయ వ్యవస్థను ప్రక్షాళన చేయ దానికి వచ్చిన బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పవన్ కళ్యాణ్ జోలికి వస్తే ఎవరిని ఉపేక్షించేది లే దంటూ జనసేన ప్రధాన కార్యదర్శి జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్, వీర మహిళా రీజనల్ కోఆర్డినేటర్ కోలా విజయ లక్ష్మి, జిల్లా అధికార ప్రతినిధి కారంపూడి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో అంబేద్కర్ స్థానిక పిఆర్‌సి సెంటర్లో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన చేపట్టారు. అనంతరం పవన్ కళ్యాణ్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి దుష్ట శక్తుల చేత బట్టి పవన్ కళ్యాణ్ చిత్రపటం మకిలి పాలాభిషేకంతో కడిగామని తెలిపారు. అనంతరం వైయస్ జగన్ బొమ్మను దహనం చేయడానికి యత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. ఈ కార్యక్రమంలో వీర మహిళా రీజనల్ కోఆర్డినేటరు జయలక్ష్మి, రేణుక, హైమావతి, నిర్మల, ఉమాదేవి, కృష్ణవేణి, జనసేన జిల్లా అధికార ప్రతినిధి కృష్ణారెడ్డి కార్యదర్శి ప్రశాంత్ గౌడ్, హేమచంద్ర యాదవ్, తదితర జనసైనికులు పాల్గొన్నారు.

పకడ్బందీగా సురక్ష సర్వే నిర్వహించాలి: ఎంపీపీ

విశాలాంధ్ర- అనుమసముద్రం పేట: జగనన్న సురక్ష పథకంలో భాగం గా ప్రజలకు వివిధ రకాల సర్టిఫికెట్ల మంజూరుకు నిర్వహిం చ నున్న సర్వే పకడ్బందీగా చేయా లని అవకతవక లకు ఆస్కారం ఇవ్వొద్దని మండల పరిషత్ అధ్యక్షురాలు బి పద్మజా రెడ్డి సూచించారు. మండ లంలోని కావలి ఎడవ ల్లి సచివాలయం పరిధిలో నిర్వహించనున్న జగన న్న సురక్ష సర్వేపై వాలంటీర్లకు సచివాలయ ఉద్యోగులకు అవగాహన సమావేశం బుధవారం నిర్వహించారు. ఎంపీడీవో ఆధ్వర్యంలో నిర్వ హించిన ఈ సమావేశంలో ఎంపీపీ పద్మజా రెడ్డి మాట్లాడుతూ గ్రామంలోని అర్హులైన కుటుంబాలన్నిటికీ ప్రభుత్వం ఇవ్వనున్న 11 రకాల సర్టిఫికెట్లను అందిం చేందుకు ప్రతి ఒక్కరూ నిబద్ధతతో పని చేయాలన్నారు. ఎంపీడీవో ఏం భాస్కర్ మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో వాలంటీర్లు ప్రతి ఇంటికి వెళ్లి వారికి అవసరమైన సర్టిఫి కెట్లను అందించేందుకు కృషి చేయాలన్నారు. వారి సమస్యలను నమోదు చేసుకొని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురా వాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ధనమ్మ, డిటి సతీష్, చేనేత జౌళి శాఖ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ ఎం ఆదిలక్ష్మి, సచివాలయ ఉద్యోగులు, వైసీపీ నాయకులు ఏలూరు మాల్యాద్రి నాయుడు, శ్రీనివాసు లు నాయుడు, సచివాలయ కన్వీనర్ ఉప్పుగండ్ల శ్రీనివాసులు నాయుడు, మండల చేనేత సంఘం నాయకులు ముప్పూరు రమణయ్య, వాలంటీర్లు పాల్గొన్నారు.

బడి ఈడు పిల్లలందరూ తప్పని సరిగా బడిలో ఉండేలా చర్యలు చేపట్టాలి: కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు: బడి ఈడు పిల్లలందరూ తప్పని సరిగా బడిలో ఉండేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఎం హరినారాయణన్ అధికారులను ఆదేశించారు. బుచ్చిరెడ్డి పాలెం మండల పరిధిలోని రేబాల గ్రామ సచివాలయం, జిల్లా పరిషత్ హై స్కూల్, మండల ప్రాథమిక పాఠశాలను కలెక్టర్ బుధవారం కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యతోనే పేదరికం జయించవచ్చని, పేద విద్యార్థులకు మెరుగైన విద్యార్థి అందించేందుకు ప్రభుత్వం అనేక కార్యక్ర మాలను చేపడుతుందన్నారు. ఒకటో తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు చదువుకోవాల్సిన పిల్లలు తప్పని సరిగా పాఠశాలలకు వచ్చేలా అధికారులు చర్యలు చేపట్టా లన్నారు. నాడు నేడు తో పాఠశాలల రూపు రేఖలు మారిపో యాయని, తల్లులకు ఇబ్బందులు లేకుండా అమ్మ ఒడి, ప్రైవేటు పాఠశా లలకు దీటుగా విద్యా కానుక కిట్లు, జగనన్న గోరుముద్ద వంటి అనేక కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. తల్లిదండ్రులు తమపిల్లలను ప్రోత్స హించి బడికి పంపించాలని సూచించారు. గ్రాస్ ఎన్‌రోల్‌మెంట్రేషి యా ప్రకారం 100 శాతం పిల్లలు బడిలో ఉండాలన్నారు. సచివాలయ సిబ్బంది తమ క్లస్టర్ల వారీగా సర్వేచేపట్టి బడిఈడు పిల్లలందరూ బడిలో ఉండేలా చూడాలన్నారు. అనంతరం పాఠశాలలో విద్యార్థు లకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. కలెక్టర్ వెంట జిల్లా విద్యాశాఖ అధికారి గంగాభవాని, ఎంఈఓ దిలీప్, ఎంపీడీవో పెంచల శ్యామ్, తాసిల్దార్ సుధీర్, సర్పంచ్ భాగ్యలక్ష్మి, హెచ్ఎంలు ఫణీంద్ర, రాజ్యలక్ష్మి, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు ఉన్నారు.

ధరలు తగ్గే వరకు సబ్సిడీపై విక్రయం

- టమాటా రైతులను ఆదుకున్న ప్రభుత్వం తమదే.
- కృష్ణలంక రైతు బజారును సందర్శనలో మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: బహిరంగ మార్కెట్ లో టమాటా ధరలు పూర్తిగా అదుపు లోకి వచ్చే వరకు రైతు బజార్లు లో సబ్సిడి పై టమాటా విక్రయాలు కొనసాగుతాయని రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి భరోసా ఇచ్చారు. కృష్ణలంక రైతు బజారును సందర్శించి, సబ్సిడీతో టమోటో అందచేస్తున్న విధానాన్ని పరిశీలించి వినియోగ దారులతో ముచ్చటించారు. ప్రభుత్వ తీసుకున్న ఉపశమన చర్యలు పట్ల విని యోగదారులు అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి కాకాణి మాట్లాడుతూ పొరుగు రాష్ట్రాల్లో అకాల వర్షాల వల్ల టమాటా పంట దెబ్బ తినడం వలన దేశ వ్యాప్తంగా టమాటా ధరలు పెరుగుతున్నాయని చెప్పారు. ఉత్తరాది రాష్ట్రాల్లో కిలో రూ.250కు చేరుకుందని చెప్పారు. ఈ పరిస్థితుల్లో వినియోగ దారులపై భారం పడకూడదన్న సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు మార్కెట్ ఇంటర్ వెన్షన్ స్కీమ్ కింద మార్కెట్ లో జోక్యం చేసుకొని ఎంత ధర కైనా సరే రైతుల నుంచి కొనుగోలు చేసిన కేవలం కిలో రూ.50 లకే రైతు బజార్ల ద్వారా విక్రయాలు ప్రారంభించామన్నారు. ఈ సీజన్ లో ఇప్పటి వరకు 600 టన్నుల టమాటాలను రూ.6కోట్లతో సేకరించమని చెప్పారు. రూ.3కోట్ల పైచిలుకు సబ్సిడీ బరించి వినియోగదారులకు అందిస్తున్నమని చెప్పారు. దేశ వ్యాప్తంగా కొరత ఉన్న రాష్ట్ర ప్రభుత్వం లాభాలను ఆశించకుండా 103 రైతు బజార్లలో సబ్సి డీ తో టమోటాలను అంది స్తున్న ఏకైక రాష్ట్ర ప్రభు త్వం తమదే అన్నారు. గ తంలో ధర తగ్గినప్పుడు కూ డా ఇదే రీతిలో రైతులకు గిట్టుబాటు ధర దక్కేలా చేశామని గుర్తు చేశామన్నారు. ఇలా గతంలో ఏ ప్రభుత్వం టమాటా రైతులను కానీ, వినియోగ దారుల ప్రయోజనాల కోసం చిత్తశుద్ధితో పని చేసిన ప్రభుత్వం మరొకటి లేదన్నారు. ఈ కార్యక్రమం లో మంత్రి కాకాణితో పాటు విజయవాడ తూర్పు నియోజక వర్గ ఇంఛార్జి దేవినేని అవినాష్, మార్కెటింగ్ కమిషనర్ రాహుల్ పాండే, రైతు బజార్స్ సీఈఓ రైతు బజార్ నంద కిషోర్,ఎన్టీఆర్ జిల్లా జాయింట్ కలెక్టర్ సంపత్ కుమార్, డిప్యూటీ మేయర్ బెల్లం దుర్గ, మార్కెటింగ్ రీజనల్ జాయింట్ డైరెక్టర్ శ్రీనివాస్, స్థానిక కార్పొరేటర్లు, మార్కెటింగ్ అధికారులు పాల్గొన్నారు.

కమాండ్ కంట్రోల్ సెంటర్ నిర్మాణ పనులు పరిశీలన

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరు నగర పాలక సంస్థ కార్యాలయం ప్రాంగ ణంలో నిర్మాణం పూర్తి చేసుకుని ప్రారంభా నికి సిద్ధంగా ఉన్న కమాండ్ కంట్రోల్ సెంటర్ ను మేయర్ స్రవంతి జయవర్ధన్ బుధవారం అధికారులతో కలిసి పరిశీ లిం చారు. అనంతరం నగర మేయర్ స్రవం తి జయవర్ధన్ మాట్లా డుతూ నూతన కంట్రోల్ సెంటర్ ఏర్పాటుతో నగర వ్యాప్తంగా మెరుగైన పారిశుధ్య సేవలు అందించడం సాధ్యమ వు తుందని, పారిశుధ్య నిర్వహణ పనులను నిరం తరం కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచే పర్య వేక్షించే సాంకేతికతను సెంటర్ లో ఏర్పాటు చేస్తా రని తెలిపారు. అత్యాధునిక సాంకేతిక పరి జ్ఞానం తో నిర్మి స్తున్న కమాండ్ కంట్రోల్ సెంటర్ లో నగర వ్యాప్తంగా జరుగుతున్న అభివృద్ధి పనుల పర్య వేక్షణతో పాటు, నగరపాలక సంస్థ అన్ని విభాగాల సమీక్ష సమావేశాలు, మున్సిపల్ శాఖ ఉన్నతాధికారులతో వీడియో కాన్ఫరెన్స్, ప్రకృతి విపత్తు నిర్వహణ కేంద్రం సేవలు, స్పందన పరిష్కార వేదిక, నగర పాలక సంస్థ సమగ్ర సమాచార విభాగం వంటి వివిధ విధులను నిర్వహించ నున్నా మని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఇంజి నీరింగ్ విభాగం అధికారులు, సిబ్బంది పా ల్గొన్నారు.

ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువ చేసేందుకే జగనన్న సురక్ష

విశాలాంధ్ర- జలదంకి: ప్రభుత్వ సంక్షేమ పథకా లను ప్రజలకు చేరువ చేసేందుకే జగనన్న సుర క్షను ప్రభుత్వం ప్రవేశపె ట్టిం దని ఎంపిడివో శ్రీధర్ బాబు తెలిపారు. మంగళవారం సోమ వరప్పాడు సచివాలయం వద్ద జగనన్న సురక్షను నిర్వహించారు. కృష్ణా పాడు, కొత్తపాలెం, సోమవరప్పాడు పంచాయ తీలకు సంబం ధించి సురక్ష కార్యక్రమం మండల వైసీపీ కన్వీనర్ చెవూరి జనార్దన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. జలదంకి మండల సచివాలయాల కన్వీనర్ తిప్పారెడ్డి ఇందిరమ్మ మాట్లా డుతూ రాష్ట్రంలో జగనన్న ముఖ్యమంత్రిగా సుపరిపాలన సాగుతుందన్నారు. వచ్చేఎన్నికల్లో మళ్లీ జగనన్నను ముఖ్యమంత్రి గా చేసు కుందామని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కొత్తపాలెం సర్పంచ్ చేరెడ్డి సుబ్బరత్తమ్మ, ఎంపీటీసీ వాసుపల్లి లీలావతి, డిడిఓ ప్రభాకర్, పంచాయతీ సెక్రటరీలు అనూష, హరీష్, వైసిపి నేతలు చంద్రారెడ్డి, వాసిపల్లి పద్మనాభరెడ్డి, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

విధి నిర్వహణలో మృతి చెందిన ఉద్యోగి పిల్లలకు ఉద్యోగం కల్పించాలి

విశాలాంధ్ర-రాపూరు:రాపూరు పట్టణంలోని ఫైర్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తూ 2012, మే 7 వతేది విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన గిరిజన కులానికి చెందిన నీలం వెంకట రమణయ్య 1993 బ్యాచ్ ఫైర్ మెన్ గా నెల్లూరు ఫైర్ స్టేషన్ లో విధులలో జాయి న్ అయ్యి బదిలీ నిమిత్తం రాపూరు ఫైర్ స్టేషన్ లో విధులు నిర్వ హిస్తూ మే7 వతేది 2012 రాత్రి ఒంటిగంట సమయంలో గుండె పోటుతో మృతి చెందారు. ఆయన చనిపోయిన ఆరు నెలలకే అయన భార్య నీలం భారతి అనారోగ్యంతో మరణించారు అప్పటికి వీరి పిల్లలు నీలం వైష్ణవి మైనర్లు, వీరికి 20 17 నాటికి మైనార్టీ తీరి మేజర్లు అయినా అప్పటి నుంచి అధికారులు కారుణ్య నియమకాలు జరపకుండా నెల్లూరు డిఎఫ్ ఓ ఆఫీస్, అమరావతి హెడ్ ఆఫీస్ ల చుట్టూ తిరిగినా పట్టించు కోవడం లేదని నీలం వై ష్ణవి మీడియా సమక్షంలో వారి బాధను వ్యక్తం చేశారు. ఇదే విషయాన్ని మార్పు సంస్థ వ్యవ స్థాపకులు చిగురుపాటి పవన్ కు విన్నవించడంతో వారు స్పందించి రాపూరు ఫైర్ స్టేషన్‌లో ఫైర్ అధికారి కుప్ప య్యకు వినతి పత్రం అందిం చారు. చిగురుపాటి పవన్ మీడి యా ప్రతినిధులతో మా ట్లాడు తూ ఒక ఎస్టీ గిరిజన మహిళకు 2017 నుంచి ప్రభుత్వ అధికా రులు వారి కార్యాలయాలు చుట్టు తిప్పు కుంటూ న్యాయం చేయ కుండా నిర్లక్ష్యం వహిస్తు న్నారని కారుణ్య నియామకాల లో భాగంగా ఉద్యోగం ఇవ్వకుం డా గత ఆరు సంవత్సరాల నుం చి అధికారులు గిరిజన మహిళ అనే చిన్న చూపు చూ స్తూ ఎటు వంటి సమాచారం తెలుపకుండా వేధిస్తున్నారని ఈ విషయాన్ని డిఎఫ్ఓ వి. శ్రీనివాసుల రెడ్డి దృష్టికి తీసుకెళతామని, అంతే కాకుండా ఎస్టీ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లి ఇందుకు బాధ్యులైన అధికారులపై కఠిన చర్యలకు తీసుకోవాలని నీలం వైష్ణవికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని లేకుంటే ఆమరణ నిరాహార దీక్ష చేస్తామని పవన్ తెలిపారు.

అంగన్‌వాడీ కేంద్రం తనిఖీ

విశాలాంధ్ర- బిట్రగుంట:బోగో లు మేజర్ పంచాయతీ రాజా వీధి లోని మిర్జిడ్ అంగన్‌వాడ కేంద్రా న్ని బుధవారం జెడ్పిటిసి మద్ది బోయిన కీర్తన తనిఖీచేశారు. పిల్ల లకు అందిస్తున్న పౌష్టికాహారం మధ్యాహ్నం భోజనం మెనూ ను వారు పరిశీ లించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈసం దర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తెచ్చేందుకు కోట్లాదిరూపాయలు వెచ్చిం చి పాఠశాలలలో వసతులు మెరుగు పరుస్తోందని అంగన్ వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పౌష్టికాహారాన్ని గర్భవ తులు, బాలింతలు క్రమం తప్పకుండా తీసుకోవడంతో పాటు అన్ని రకాల వైద్య పరీక్ష లు చేయించు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు సుప్రజ, ఆశ పాల్గొన్నారు.

బడి ఈడు పిల్లల నమోదు నూరుశాతం చేయాలి: ఏఎంఓ

విశాలాంధ్ర -మనుబోలు: పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా మనుబోలు మండలంలోని పల్లిపాలెం గిరిజన ప్రాథమిక పాఠశాల (జి,వి,కె), బద్వేల్ వెంకన్నపాలెం ప్రాథమిక పాఠశాల జిసి, పిడుగురుపాలెం ప్రాథమిక పాఠశాల జిసి, పిడూరు పాలెం ప్రాథమిక పాఠశాల (మెయిన్)లను బుధవారం ఏ.ఎం.ఓ శాంతకుమారి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తమ ఆవాస ప్రాంతంలోని బడి ఈడు పిల్లల ను" నూరు శాతం పాఠశాలలో నమోదు చేయాలని, డ్రాప్ అవుట్ పిల్లలు వుంటే వారి తల్లదండ్రులకు అవగాహన కలిగించి వారిని కూడా గురుకుల పాఠశాల లో చేర్పించాలని ఆయా పాఠశాలల ప్రధానో పాధ్యా యులకు సూచించారు. ఈ పాఠశాలల పరిధిలోని గిరిజన కాలనీల లో స్వయంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులతో తిరిగిపాఠశాల కిరాని విద్యార్థుల తల్లి దండ్రులు తో కలిసి మాట్లాడారు. డ్రాప్ అవుట్ గా ఉన్న విద్యార్థులను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ గిరిజన గురకుల పాఠశాలలో ఐదుగురు పిల్లలను అడ్మిషన్ చేయాలని తల్లి దండ్రు లతో మాట్లాడి ఒప్పించారు. రాష్ట్ర ప్రభుత్వం పేద పిల్లల విషయంలో ఎంతో ప్రతిష్టా త్మకంగా పాఠశా లలో నాడు నేడు కార్యక్రమాలను ఏర్పాటు చేసి పాఠశా లల వసతులను కార్పొరేటర్ స్థాయిలో ఉండేలా ఏర్పాటు చేశారని తెలిపారు. 'అక్షయపాత్ర, 'జగనన్న గోరు ముద్ద' ను పరిశీలించారు. అంతే కాక జగనన్న విద్య కానుక పేద విద్యార్థుల పాలిట వరం అని, ఇందులో యూనిఫామ్ 3 జతలు , బ్యాగు, బెల్టు, బూట్లు, సాక్సులు, డిక్షనరీ, బుక్స్ లాంటివి అందిస్తున్నట్లు తెలిపారు. అనంతరం పాఠశాల లో జరుగుతున్న జగనన్న విద్య కానుక పంపిణీ- బయోమెట్రిక్ పూర్తి చేయడం, పిల్లల హాజరు, మొదలైన అంశాలను పరిశీలించారు. ఆమె వెంట వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషనల్ సెక్రెటరీ వినయ్, పాఠశాలల ప్రధానో పాధ్యాయులు రమణశారద, అనూరాధ, రమణయ్య, వాలంటీర్లు ప్రసాద్ పాల్గొన్నారు.

వక్ఫ్ బోర్డు అధికారిని కలిసిన ముక్తార్

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు మండలం రాపూ రు పట్టణంలో ఉన్న ఈద్గా అగర్తకోట దర్గాల మసీ దుల అభివృద్ధి పను లు కోసం కాంపిటెంట్ స్పెషల్ ఆఫీసర్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వక్ఫ్ బోర్డు అధికారి అయిన షేక్ షిరిన్ బేగంని తిరుపతి పార్లమెంట్ మైనార్టీ ఉపాధ్యక్షులు షేక్ ముక్తార్, షాదీ మంజల్ కమిటీ చైర్మన్ షేక్ గౌస్ పీర్, ఈద్గా కమిటీ చైర్మన్ పఠాన్ బాబు, మండల ఉపాధ్యక్షులు సయ్యద్ ఖాజా మోదీన్ బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. రాపూరు మండలంలోని ముస్లిం మైనారిటీ వక్ఫ్‌బోర్డ్ ఆస్తులను సంరక్షణ, అభివృద్ధి చేయాలని విన్నవించుకున్నారు.

నేడు జగనన్న సురక్ష: ఎంపీడీఓ

విశాలాంధ్ర- వలేటివారిపాలెం: జగన న్న సురక్ష కార్యక్రమం మండలం లోని శాఖ వరం గ్రామంలో గురువారం ఉదయం 9.30 గంటలకు, నూకవరం లో ఉదయం 10.30 గంటలకు ప్రారంభమవుతుందని ఎంపీడీఓ రఫిక్ అహ్మద్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీపీ, జడ్పిటిసి, ఎంపీటీసీలు, సర్పంచులు, గ్రామ ప్రజలు మండల స్థాయి అధికారులు అంద రూ హాజరు కావాలని ఈ సందర్భంగా కోరారు.

నిమజ్జోత్సవానికి కరెంటు వైర్ల అడ్డంకులు తొలగించాలి

-డీఈకు గణేష్ ఉత్సవ సమితి నాయకుల వినతి

విశాలాంధ్ర-నెల్లూరు సిటీ: సెప్టెంబర్ నెల వినాయక చవితి పండుగ సందర్భం గా నిర్వహించే, నిమజ్జోత్స వానికి వెళ్లే దారుల వద్ద కరెంటు వైర్ల అడ్డంకులను తొలగించాలని, విక్రమ సింహపురి గణేష్ ఉత్సవ సమితి ప్రతినిధి బృందం నాయకులు కోరారు. ఈ మేరకు బుధవారం నగరంలోని విద్యుత్ భవన్ టెక్నికల్ డీఈ ఎస్.బాలచంద్రకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఉత్సవ సమితి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పిట్టి సత్యనాగేశ్వర రావు, పి.సురేందర్ రెడ్డిలు మాట్లాడారు. నెల్లూరు నగరం సెప్టెంబర్ నెలలో జరగబోయే వినాయక చవితి ఉత్స వాలు జరగనున్నాయని తెలిపారు. నిమజ్జోత్సవాల సందర్భంగా నెల్లూరు నగరంలో ప్రతి సంవత్సరం ఆనవాయితీగా విక్రమ సింహపురి గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఘనంగా గణేష్ ఉత్స వాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. త్వరలో జరగనున్న వినాయక చవితి ఉత్సవాలకు, నగర వ్యాప్తంగా గణేష్ నిమజ్జోత్సవం శోభాయాత్రకు కొన్నిచోట్ల కరెంటు వైర్లు తక్కువ ఎత్తులో ఉన్నాయని, కరెంటు వైర్ల మీదుగా చెట్లు కొమ్మలు ఉన్నాయని అన్నారు. శోభాయాత్ర సజావుగా జరిగే విధంగా, అడ్డంకులుగా ఉండే కరెంటు వైర్లు, చెట్ల కొమ్మలు తొలగించే విధంగా విద్యుత్ అధికారులు చర్యలు తీసుకో వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ ఉత్సవ సమితి కోశాధికారి ఏవిఆర్. మోహన్ రావు, గద్దం విజయ్ కుమార్, హర్షవర్ధన్, హరి కృష్ణ, జయచంద్ర, జగన్మోహన్, ఏ.చంద్రశేఖ ర్ వినతి ఇచ్చిన వారిలో ఉన్నారు.

పిటిఎఫ్ సభ్యత్వ నమోదు ప్రారంభం

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: సైదాపురం మండలంలోని పలు పాఠశాలలో ఫూలే టీచర్స్ ఫెడరేషన్ ఆంధ్రప్రదేశ్ సభ్యత్వ నమోదు కార్యక్రమం పిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు అన్నం శ్రీనివాసులు ఆధ్వర్యం లో విజయవంతంగా జరిగింది. మండలంలోని పలు పాఠశా లలోని ఉపాధ్యాయులను కలిసి సంఘ సభ్యత్వ నమోదును చేపట్టారు. సైదాపురం మండలంలోని తురిమెర్ల కాంప్లెక్స్ పరిధిలోని తుమ్మల తలుపూరు, కలిచేడు, మలిచేడు, తురిమెర్ల, గిద్దలూరు కాంప్లెక్స్, ఊటుకూరు కాంప్లెక్స్ పరిధిలోని పాఠశాలోని ఉపాధ్యాయుల చేత సభ్యత్వం నమోదు చేయిం చారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు అన్నం శ్రీనివాసులు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం పిటిఎఫ్ నిరంతరం పని చేస్తుందని, ఉపాధ్యాయ ఉద్యమాల్లో పిటిఎఫ్ చురుగ్గా పనిచేస్తుందని పేర్కొన్నారు. ఉపాధ్యాయుల చేత సంఘ సభ్యత్వాన్ని విజయవంతంగా నిర్వ హించారు. పిటిఎఫ్ రాష్ట్ర ట్రెజరర్ తుమ్మ రవి ఉపాధ్యాయుల సమస్యల కోసం పిటిఎఫ్ కృషి చేస్తోందని తెలిపారు. పిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జివి రత్నం మాట్లాడుతూ ఉపాధ్యాయులకు పూలే టీచర్స్ ఫెడరేషన్ సైదాపురం మండల శాఖ విస్తృతంగా సేవలు అందిస్తుందని, ఉపాధ్యా యుల అన్ని రకాల సమస్యల పరిష్కారం కోసం ముందుండి కృషి చేస్తుం దని, ఉపాధ్యాయులు అందరూ పూలే టీచర్స్ ఫెడరేషన్ నుసాదరంగా ఆహ్వానిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మక్తాల నరేంద్ర మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా సంఘ సభ్యత్వ నమోదు చేపడుతున్నామని, ఉపాధ్యా య, విద్యా రంగ సమస్యల పరిష్కారం కోసం పిటిఎఫ్ పనిచేస్తోందని తెలిపారు. జిల్లా ట్రెజరర్ బొమ్మిశెట్టి ప్రసాద్, మండల నాయకులు సర్వేపల్లి భాస్కర్ పాల్గొన్నారు.

11వ డివిజన్‌లో గడప గడపకు మన ప్రభుత్వం

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరు నగరం లోని 11వ డివిజన్ సరస్వతి నగ ర్, ఎన్టీఆర్ నగర్ 3వ బిట్, తదితర ప్రాంతాలలో నగర శాసన సభ్యులు డాక్టర్ పి. అనీల్ కుమార్ గడప గడపకు మన ప్రభుత్వం 132వ రోజు కార్యక్రమాన్ని నిర్వహించి, ప్రతి ఇంటికి వెళ్లి వైసిపి అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ, స్థానిక సమస్యలను తెలుసుకొని పరిష్కరిస్తున్నామన్నారు. గడపగడపకు కార్యక్రమంలో భాగంగా పర్యటిస్తున్నప్పుడు వచ్చిన సమస్యలకు సంబంధించి ఇప్పటివరకు దాదాపు 13 కోట్ల రూపాయల పనులు కొన్ని పూర్తి అయ్యాయి. కొన్ని ప్రారంభంలో ఉన్నాయని తెలిపారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేస్తున్న అభివృద్ధిని చూసి 2024లో మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకునేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ గోతం అరుణ, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

విశ్రాంత మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు మృతి

విశాలాంధ్ర- నెల్లూరు కార్పొరేషన్: విశ్రాంత మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు బుధవారం చెన్నైలో లో మృతి చెందారు. ఆయన తిరుపతి లో స్థిర పడ్డారు. ఆయన మృతదేహాన్ని తిరు పతి లోని స్వగృహానికి తరలించారు.

నెల్లూరులో ఉద్యోగ ప్రస్థానం

నెల్లూరు మున్సిపాలిటీలో ఆయన శానిటరీ ఇన్‌స్పెక్టర్ గా పనిచేశారు. సుమారు 15 సంవత్సరాలు పాటు నెల్లూరు మున్సి పాలిటీలో ఆయన పనిచేశారు. నెల్లూరు నుంచి పదోన్నతి పొంది శ్రీకాళహస్తి మున్సిపాలిటీలో శానిటరీ సూపరువైజర్ అయ్యారు. అనంతపురం జిల్లా తాడిపత్రి మున్సిపాలిటీ, తిరుపతి కార్పొరేషన్ లో లో శానిటరీ సూపరు వైజర్ గా పనిచేశారు. అనంతరం పదోన్నతి పై మున్సిపల్ కమిషనర్ గా పుంగనూరు బదిలీ అయ్యారు. చిత్తూరులో మున్సిపల్ కమిషనర్ గా పనిచేస్తూ వాలంటరీ రిటైర్మెంట్ తీసు కున్నారు. ఆయన మృతికి నెల్లూరులో పలువురు శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, విశ్రాంత శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, శానిటరీ సూపరు వైజర్లు , రెవెన్యూ, టౌన్ ప్లానింగ్ విభాగంలో పలువురు సంతా పం తెలిపారు.

అర్హులందరినీ గుర్తించి ఓటర్లుగా నమోదు చేయండి: కమిషనర్

విశాలాంధ్ర- నెల్లూరు కార్పొరేషన్: నగర పాలక సంస్థ పరిధిలో జనాభాకు తగ్గట్టుగా యువతను ఓటర్లుగా నమోదు చేసేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలని ఎన్నికల సిబ్బందిని కమిషనర్ వికాస్ మర్మత్ సూచించారు. బూత్ లెవెల్ అధికారులైన సచివాలయ కార్యదర్శులతో కార్యాలయంలో ని ఏ.పి.జె అబ్దుల్ కలాం సమావేశ మందిరంలో పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా శిక్షణను బుధవారం అందించారు. శిక్షణలో పాల్గొన్న కమిషనర్ మాట్లాడుతూ ఓటర్ల జాబితా రూపొందించడంతో పాటు ఎన్నికల నిర్వహణను ప్రణాళి కాబద్ధంగా పూర్తి చేసేందుకు నిర్దేశించిన యాక్షన్ ప్లాన్ ను అమలు చేయాలని బి.ఎల్.ఓ లను ఆదేశించారు. ఎన్నికల నిర్వహణపై బి.ఎల్.ఓ సిబ్బందికి శిక్షణ అందించి క్షేత్ర స్థాయిలో వారి సేవలను సద్వినియోగం చేసుకోనున్నామని కమిషనర్ తెలిపారు. నగర పాలక సంస్థ పరిధిలోని ఓటర్లు - జనాభా నిష్పత్తి, లింగ నిష్పత్తి, కొత్త ఓటర్ల నమోదు, వివిధ క్లయిముల పరిష్కారం, గత ఓటర్ల జాబితాతో నేటి జాబితా పోలిక, యువ ఓటర్ల తగ్గుదలను భర్తీ చేసేందుకు తీసుకోవలసిన చర్యలపై దృష్టి సారించాలని ఆదేశించారు. ఓటర్లు - జనాభా నిష్పత్తిలో ఉన్న తేడాను తగ్గించేందుకు, ఈ నెల 21 నుంచి ఆగస్టు 21 వ తేదీ వరకు గడప గడపకు తిరిగే కార్యక్రమం ద్వారా ఓటర్ల నమోదుకు ప్రజలను చైతన్యపరిచి, 18 సంవత్సరాలు దాటిన అర్హు లందరినీ ఓటర్లుగా నమోదు చేయాలని కమిషనర్ సూచించారు. నగర పాలక సంస్థ పరిధిలో పెండింగులో ఉన్న 6,7,8 క్లైయిమ్ ఫారాలను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని కమిషనర్ సూచిం చారు. సచివాలయాల వారీగా వివరాలను సేకరించి 100 సంవత్స రాలు దాటిన వయో వృద్ధులు, దివ్యాంగులు, 18 సంవత్సరాల నిండిన యువతీ యువకులందరినీ ఓటర్లుగా నమోదు చేసుకునేందుకు ముమ్మరంగా చర్యలు చేపట్టాలని సూచించారు. అదేవిధంగా ఓటర్లు - జనాభా నిష్పత్తి సరి చేసేందుకు వీలుగా సచివాలయాలు, పోలింగ్ కేంద్రాల వారిగా వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి తగిన చర్యలు చేపట్టాలని కమిషనర్ సూచించారు. జనాభాకు తగ్గట్టుగా ఓటర్లను నమోదు చేసేందుకు ఇంటింటి సర్వే డేటా వివరాలు ఆధారంగా క్లెయిమ్ 6 ఫారం లను పెద్ద ఎత్తున సేకరించాలని కమిషనర్ ఎన్నికల అధికారులను ఆదేశించారు. ఒక డోర్ నెంబరుపై ఎంతమంది ఓటర్లు నమోదు అయి ఉన్నారో విచారించి, సరైన వివరాలను మాత్రమే నమోదు చేయాలని కమిషనర్ సూచించారు.ఈ సమావేశంలో అర్బన్ తహశీల్దార్, నగర పాలక సంస్థ డిసిపి, ల్యాండ్ అక్విజైషన్ తహశీల్దార్, ఈ.డి.టి, ఏ.ఈ.ఆర్.ఓలు, సూపర్ వైజర్లు పాల్గొన్నారు.

విద్యుత్ ప్రమాదాలు జరుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

- సూపరింటెండింగ్ ఇంజనీర్ బి.వెంకట సుబ్బయ్య

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: విద్యుత్ ప్రమాదాలు జరుగకుండా వినియోగదారులు, రైతులు సిబ్బంది తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూపరింటెండెంటు ఇంజనీరు బి.వెంకటసుబ్బయ్య తెలిపారు. విద్యుత్ భవన్ లో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ విద్యుత్ ప్రమాదాలు జరగకుండా విద్యుత్ వినియోగదారులు, రైతులు పాటించవలసిన కొన్ని సూచనలు తెలిపారు. వినియోగదారులు వారి ఆవరణలోని అంతర్గత వైరింగ్‌కు ఉపయోగించే విద్యుత్ వైర్లు, స్విచ్‌లు, హోల్డర్లు, ఇతర పరికరాలను ఐఎస్ఐ నాణ్యత కలిగిన వాటిని ఉపయోగించడం ద్వారా విద్యుత్ ప్రమాదాలను నివారించ వచ్చన్నారు. వినియోగదారులు ఇంటిలోని స్విచ్ బోర్డులను భద్రతా ప్రమాణాలు పాటిస్తూ తగినంత ఎత్తులో అమర్చుకోవాలన్నారు. విద్యుత్ సర్వీసు కోసం వినియోగించే సర్వీసు వైరు నాణ్యమైన, లోడుకు అనుగుణంగా తగు కెపాసిటీ వాడితే విద్యుత్ సరఫరాలో అంత రాయాలను, వోల్టేజ్ హెచ్చు తగ్గులను నివారించవచ్చునన్నారు. వర్షం పడుతున్నప్పుడు విద్యుత్ స్తంభాలు, స్టేవైర్లను ముట్టు కోకూడదన్నారు. తడి చేతులతో, తడి కాళ్లతో ఉన్నప్పుడు స్విచ్ లను వేయకూడదన్నారు. ఇల్లు ఇతర నిర్మాణాలు జరిగే సమయంలో దగ్గరలో విద్యుత్ లైన్లు, విద్యుత్ స్తంభాలు ఉంటే సంబంధిత విద్యుత్ శాఖ సిబ్బందికి తెలిపి విద్యుత్ సంస్థ ప్రామాణిక నిబంధనల ప్రకారం తగిన దూరం పాటించి నిర్మాణాలు చేపట్టాలన్నారు. తడి చేతులతో, తడి కాళ్లతో ఉన్నప్పుడు స్విచ్ లను వేయకూడదని, విద్యుత్ కి సంబంధించిన సమస్యల పరిష్కారం కోసం సంబంధిత విద్యుత్ శాఖ సిబ్బందిని మాత్రమే సంప్రదించాలన్నారు. ఇతర ప్రయివేటు వ్యక్తు లను సంప్రదించకూడదని, ఇల్లు డాబా పై దుస్తులు ఆరవేసేటప్పుడు , ఇళ్ల నిర్మాణం సమయంలో ఇళ్లపై, సమీపాన విద్యుత్తు లైన్లు ఉంటే విద్యుత్తు నిబంధనల ప్రకారం తగినంత దూరం పాటించాలని సూచించారు. కొబ్బరి, పామాయిల్ మొదలగు తోటలలో కొమ్మలు తొలగించేటప్పుడు విద్యుత్ శాఖ సిబ్బందికి లేదా 1912 టోల్ ఫ్రీ నెంబరుకి ముందు తెలిపితే సంబంధిత విద్యుత్ సిబ్బంది ద్వారా అవసరమైన లైన్ క్లియరెన్స్(ఎల్.సి.) ఏర్పాటు చేసి వారి పర్యవేక్షణలో పనిచేయవచ్చన్నారు తొందరపడి ప్రమాదాలకు గురి కావద్దని వీధి దీపాలకు సంబంధించిన ఫేజ్ వైర్ల మరమ్మతులకు లైన్లు క్లియర్ తీసు కుంటే తప్ప పాడైన స్విచ్‌లు, బల్బులు మార్చుట మొదలగు వాటిని అనుమతించిన సిబ్బంది మాత్ర మే చేయాలన్నారు. మరి ఏ ఇతర వ్యక్తులు చేయ కూడదని, తోటలలో కానీ, పొలాలలో కానీ ఇతర ఏ ప్రదేశంలోనైనా విద్యుత్ ప్రసారం జరిగే తీగలు తెగి పడి ఉంటే వాటిని నేరుగా తాకకూడదన్నారు. వెంటనే విద్యుత్ శాఖ సిబ్బందికి లేదా 1912కి తెలపాలన్నారు. ఏదైనా విద్యుత్ ప్రమాదం జరిగినట్లు గమనిస్తే ఆ వ్యక్తిని గాని, విద్యుత్ పరికరాన్ని గాని నేరుగా తాకకూడదని, వెంటనే దగ్గరలోని విద్యుత్ అధికారికి గాని లేదా సిబ్బందికి గాని ఈ నిబంధనలు ప్రతి ఒక్కరూ తప్పక పాటించాలని విద్యుత్ ప్రమాదాలు జరగకుండా ప్రతిఒక్కరూ తప్పక జాగ్రత్తలు పాటిం చాలన్నారు. విద్యుత్ సిబ్బంది కూడా అన్ని జాగ్రత్తలు తీసుకుని పోల్స్ ఎక్కాలని ఎల్.సి.లు తీసుకునే విషయం లో జాగ్రత్తలు తీసు కోవాలని తెలిపారు. కొన్ని చోట్ల ఎల్.టి, హెచ్. టి.లైన్స్ రెండు ఉంటాయని అటువంటప్పుడు క్లియరెన్స్ కరెక్ట్‌గా ఉందో లేదో చూసుకుని పనులు చేయాలని తెలిపారు. అవసరమైతే రెండింటికి ఎల్‌సిలు తీసుకోవాలని తెలిపారు.

ప్రజల వద్దకు పాలనే సీఎం లక్ష్యం: సర్పంచ్

విశాలాంధ్ర -వలేటివారిపాలెం: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజల వద్దకే పాలనను అందిస్తూ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ముం దు కు తీసుకొని వెళుతున్నారని చుండి సర్పంచ్ ఇరుపని సతీష్ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని చుండి సచి వాలయంలో జగనన్న సురక్షను చుండి సర్పంచ్ ఇరుపని సతీష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిలుగా జడ్పిటీసీ ఇంటూరి భారతి, ఎంపీపీ పొనుగోటి మౌనిక, ఎంపిడిఓ రఫిక్ అహ్మద్, చుండి ఎంపీటీసీ చౌడబోయిన యానాది హాజరయ్యారు. ఈ సందర్భం గా సర్పంచ్ సతీష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి అధి కారం లోకి వచ్చి నాలుగు సంవత్సరాలు అయిందని ఇప్పటి కే లక్షల కోట్లు ప్రజల ఖాతాలోకి వేశారని ఆయన పేర్కొన్నారు. జగనన్న సురక్ష ద్వారా అనేక ధ్రువపత్రాలను అందించ డానికి ఈ కార్యక్ర మం ఏర్పాటు చేశారని ఆయన పేర్కొన్నారు. ఈ సంద ర్భంగా లబ్ధిదారులు పెట్టుకున్న 11రకాల సర్వీసులకు సంబంధించిన ధ్రువపత్రా లను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్ర మంలో మండల మీడియా అధికార ప్రతినిధి పరిటాల వీరాస్వామి, మండల జేసీఎస్ కన్వీనర్ అనుమోలు వెంకటేశ్వర్లు, వైసీపీ సీనియర్ నాయకులు ఇంటూరి హరిబాబు, సచివాలయ కన్వీనర్ ఇరుపని అంజయ్య, చుండి ఆదర్శ పాఠశాల చైర్మన్ ఇరుపని వీర వెంకట సత్య నారాయణ, వైసీపీ నాయకులు ఇరుపని లక్ష్మీనర సింహం, ముతకని రామాంజయ్య, కండె నరసింహం, గౌరవపు నాగేంద్ర బాబు, సచివాలయ సిబ్బంది, గృహసారధులు, వలం టీర్లు, లబ్ధిదారులు, ప్రజలు పాల్గొన్నారు.